ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 329 ఆదివారం 24-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## 30న మహబూబ్ నగర్‌లో
# రైతు సదస్సు ఏర్పాటు

**అధునాతన సాగు పద్ధతులపై అవగాహన**

**సదస్సులో కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల ఆవిష్కరణలు**

**వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**తొలి సమయం,హైదరాబాద్,నవంబర్23:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అంతా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఒక సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సులా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల కొత్త ఆవిష్కరణలను రైతుల ముందు ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ముందులు కొట్టేందుకు డ్రోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైతం ప్రదర్శించాలని అన్నారు. 30న జరిగే ఈ సభకు అప్పటికప్పుడు వెళ్లి వచ్చేలా కాకుండా మూడు రోజుల పాటూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆధార్ నంబర్ తప్పుగా ఉండటం, బ్యాంక్ ఖాతాల్లో పేర్లు తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల కొంతమందికి మాత్రం మాఫీ జరగలేదని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల, అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజునే ఇరిగేషన్ అధికారులతోనూ సీఎం సమావేశం అయ్యారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిని తరలింపు అంశంపై జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారులతో చర్చించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిన తరలించడానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.



## ప్రాంతీయ పార్టీలే
# బలమైన పునాదులు

**మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు**

**ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్**




**హైదరాబాద్,నవంబర్23:** దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజలు
# కాంగ్రెస్‌ను నమ్మలేదు

**మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు**



**తొలి సమయం,హైదరాబాద్,నవంబర్23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు. రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఫించన్లను సైతం పక్కన పెట్టేశారని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటి అంశాలను మహా ప్రజలు గమనించారని ఆయన తెలిపారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీశ్ రావు అన్నారు. అలాగే జార్ఖండ్ ఎన్నికలపైనా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై బీజేపీ పార్టీ అక్రమ కేసులు పెట్టిందని, ఆయన్ని అరెస్టు చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. అలాగే హేమంత్ సోరెన్ పార్టీని సైతం చీల్చేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని గమనించిన జార్ఖండ్ ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు. బీజేపీ కక్షసాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని అన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు హరీశ్ రావు చెప్పారు.

# ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

**యూపి ఘటనతో అప్రమత్తం అయిన ప్రభుత్వం**

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలించిన దామోదర**

**తొలి సమయం,హైదరాబాద్,నవంబర్23:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహ సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు. తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్దపెద్ద ఆస్పత్రుల్లో తనిఖీలు చేసి నివేదికలు తనకు అందించాలని మంత్రి రాజనర్సింహ తెలిపారు.

# రెండు రాష్ట్రాల్లోనూ
# అధికారం యధాతథం

**- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం**

**- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్ - జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు**



**న్యూఢిల్లీ,నవంబర్23:** మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేకపడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఎ÷ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో
# అల్పపీడనం ఏర్పడే అవకాశం

**ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు**

**అమరావతి,నవంబర్23:** దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక.. అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అన్నమయ్య, మోస్తరు వర్షాలు పడనున్నాయి.

## అత్యంత ధనవంతుడిగా
# ఎలాన్ మస్క్

**334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు**

**న్యూఢిల్లీ,నవంబర్23:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (%ణూ+జు%) చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

# రెండు రాష్ట్రాల్లోనూ బిజెపి హవా

**ట్యాంపరింగ్ అనడం అవివేకం**
**అన్య మతాల వాళ్లు ఫత్వాలు జారీ చేస్తూ.. ఒక్కటవుతున్నారు**
**హిందువులను విడదీస్తూ, ఐక్యంగా ఉండనివ్వడం లేదు**
**విడిపోతే నష్టపోతాం ( హటేంగే తో కటేంగే ) యోగి ఆదిత్యనాథ్**
**ఒక్కటిగా ఉంటే రక్షణగా ఉంటాం(ఏక్ హై తో సేఫ్ హై) భారత ప్రధాని నరేంద్ర మోడీ)**
**బిజెపి జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 23:** అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రెండు రాష్ట్రాల్లోనూ బిజెపి హవా కొనసాగింది అని, ప్రజలు ఏకపక్షంగా బిజెపిని గెలిపించారు అని జిల్లా బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్ అన్నారు రెండు రాష్ట్రాల ఘన విజయాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోనినె ప్రూ సెంటర్ లో బాణసంచా పేల్చారు. స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ గెలుపును జీర్ణించుకో లేని విపక్షాలు సమాజ్ వాది, శివసేన పార్టీలు అవాకులు చివాకులు పేలడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు..మహారాష్ట్ర అసెంబ్లీలో 288 అసెంబ్లీ సీట్లలో 230 బిజెపి విజయం సాధించింది అన్నారు.. ఉత్తరప్రదేశ్ లోని తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో జరిగిన ఎన్నికలకు గాను 7 స్థానాలను బిజెపి గెలుచుకుంది అన్నారు.. తెలంగాణ కర్ణాటక హిమాచల ప్రదేశ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు రెండు రాష్ట్రాల్లో అసత్య ప్రచారాలకు తెరతీసారన్నారు. ప్రజలు నమ్మ కుండా బిజెపికి పట్టం కట్టారని సంతోషం వ్యక్తం చేశారు.. ఈ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ. యోగి ఆదిత్యనాథ్ ప్రచారాలు ప్రభావితంచేశాయన్నారు. (హటేంగేతోకటేంగే) విడిపోతే నష్టపోతాం అనే స్లోగన్‌తో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి మాటలు, (ఏక్ హైతోసేఫ్‌హై) అనే స్లోగన్ తో భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు రాష్ట్రాల్లోనూ ప్రజలను ప్రభావితం చేశారన్నారు.. హిందువులను ఒక్కటి కాకుండా అనేక పద్ధతులను పాటిస్తున్నారని అన్నారు..అన్య మతాలు మాత్రం ఒక్కటిగా ఉంటూ, ఫత్వా జారీచేస్తున్నారని అన్నారు.. మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్లలో.. పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించారు,అప్పుడు ట్యాంపరింగ్ అనే అంశం ముందుకు రాలేదు, కానీ బిజెపి గెలిస్తే మాత్రం ఈవీఎంలు ట్యాంపరింగ్ లు అంటూ గోల చేస్తున్నారని అన్నారు.. బీజేపీ గెలుపు మంచి పరిణామం అని అన్నారు.. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర నాయకులు వద్దిరాజు రామచంద్ర రావు,మాజీ జిల్లా బీజేపీ అధ్యక్షులు యాపసీతయ్యల మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపిని గెలిపించి అవినీతి రాజకీయాలకు చరమగీతం పాడారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోసంగి మురళి, మల్లం యశ్వంత్, చిట్టి మల్ల శ్రీనివాస్, శశివర్ధన్ రెడ్డి, ఓర్సు పద్మ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

**పాఠశాలలలో విద్యార్థులకు అత్యుత్తమమైన బోధనలతో అభ్యసన స్థాయిలు మెరుగు పడే విధంగా కృషిచేయాలి**
**మధ్యాహ్న భోజనం, సానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ సరఫరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 23:** సమాజంలో మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఎస్ ఎస్ సి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం ఉండేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, పాఠశాలలు ,వసతి గృహాలలో రుచికరమైన మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సదుపాయం, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థుల కు విద్యా బోధనలు అందించాలని అదే విధంగా వారిని దత్తత తీసుకొని వారి అభ్యసన స్థాయిలను మెరుగు పడేందుకు కృషిచేయాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లి సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్‌రెడ్డి,తో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని విద్యా సంస్థలలో అత్యుత్తమమైన బోధనలు అందించడానికి ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సబ్జెక్టుల వారిగా అర్థమయ్యే రీతిలో బోధించాలని, విద్యార్థి యొక్క చదువు, వ్యక్తిగత విషయాలపై దృష్టి పెట్టాలని, వారి హాజరు శాతాన్ని 100% వచ్చే వరకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ,వారి యొక్క మేధస్సును వెలికి తీసేందుకు నూతన ఆవిష్కరణలకు వారిని ప్రేరేపించాలని, ప్రతి సబ్జెక్టులో పిల్లలు పట్టు సాధించేందుకు పక్కా ప్రణాళికతో ప్రధానోపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు. విద్యతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక స్థితిగతులపై ప్రత్యేక తరగతులు జిల్లా వైద్యాధికారి సహకారంతో నిర్వహించాలని, సూచించారు. పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేందుకు కృషి చేయాలని షెడ్యూలు ప్రకారం పేరెంట్స్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా వంట సిబ్బంది భోజనాలు సిద్ధం చేయాలని,స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం విద్యుత్తు సదుపాయం ఉండేలా చూసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆర్ బి ఎస్ కే క్యాంపులు నిర్వహించాలని, సూచించారు,సమాజానికి భావి భారత పౌరులను అందించే మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు,మండలాల ప్రత్యేక అధికారులను అన్ని పాఠశాలలు,వసతి గృహాలలో అందిస్తున్న సేవలపై నిత్యం సమీక్షలు, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ సమావేశంలో ఎంఈఓ లు ప్రోగ్రాం ఆఫీసర్స్ అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ



**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 23:** శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు.స్టోర్ రూమ్,డార్మెటరీ హాల్ లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి స తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకాలం దృష్ట్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని మరొక జత యూనిఫామ్ అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ-కామర్స్ వేర్ హౌస్‌లలో ఉద్యోగ అవకాశాలు

**జిల్లా ఉపాధి అధికారి టి రజిత**



**తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.23** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కే.ఎల్ టెక్నికల్ సర్వీసెస్, హైదరాబాదు వారి ద్వారా ఈ- కామర్స్ వేర్హౌసులలో( మేడ్చల్ దగ్గర ఈ కామర్స్ గిడ్డంగులు)లలో ప్యాకింగ్, నిల్వ చేయడము, లోడ్ చేయడము మరియు అన్లోడ్ వంటి ఉద్యోగాలలో పనిచేయుటకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఇంగ్లీషు భాష పరిజ్ఞానం కలిగి స్త్రీ పురుష అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించుటకు గాను తేదీ 26.11 2024 మంగళవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి రజిత పేర్కొన్నారు.అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 26.11.2024 న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు విద్యార్హత కాపీలు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

**వికలాంగుల హక్కుల పోరాట సమితి**

## రిలే నిరాహార దీక్షలు

**6వ రోజుకు చేరుకున్న దీక్షలు**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 23:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి ఈ రిలే నిరాహార దీక్షలు ఎండి పాషా ఆధ్వర్యంలో జరిగాయి ఈ దీక్షలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు అబ్బూరి వినోద్ రెడ్డి చల గోల వెంకన్న జిల్లా నాయకులు కొండ వెంకటేశ్వర్లు దొంతు వెంకన్న బైగల్ల సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

**రెడ్యాల గ్రామ ఆశ్రమ పాఠశాల**

## ఆకస్మిక తనిఖీ..

**విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి**
**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 23 :** మహబూబాబాద్ మండలం రెడ్యాల ఆశ్రమ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.. హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్, తదితర పరిసరాలను పరిశీలించారు, విద్యా, ఆహారం ఇతర సదుపాయాల గురించి విద్యార్థులతో మమేకమై తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని వార్డెన్ మోహన్ కు ఆదేశాలు ఇచ్చారు.. విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ.. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని స్ఫూర్తిని నింపారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి

**- షేక్ యాకుబ్ షావలి రాష్ట్ర అధ్యక్షులు - సింగరేణిలో పెనాల్టీలు రద్దుచేయాలి**

**- నవంబర్ 4 నుండి డిసెంబర్ 10 వరకు దశలవారి పోరాటం**



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 23:** బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేల మంది, కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్ మెంట్ లలో నామ మాత్రపు వేతనాలతో పని చేస్తున్నారని అన్నారు.ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టీయుసిఐ అనుబంధం, ఇల్లందు బ్రాంచి కమిటీ సమావేశం, కే వెంకట బాయ్ అధ్యక్షతన ఎల్లన్న భవనంలో జరిగింది. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ..గత ఏడు సంవత్సరాల నుండి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం. శీతాకాలం శాసనసభ సమావేశాలలో కార్మికుల వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, లేదా కోల్ ఇండియాలో అమలవుతున్న, సింగరేణిలో అమలు చేసే విధంగా హైపవర్ కమిటీవేతనాలు, లేదా జీవో నెంబర్ 22 కు గెజిట్ చేసి వేతనాలపై పెంపు నిర్ణయం తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి చేసేందుకు, పిఎస్సి డబ్ల్యుయు రాష్ట్ర కమిటీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నవంబర్ 4 నుండి డిసెంబర్ 10 వరకు దశల వారి ఆందోళనకు పిలుపునిచ్చిందన్నారు.డిపార్ట్ మెంట్, అధికారులకు కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఆందోళన చేసి ఇవ్వాలని, అన్నారు ఒకటి నుంచి ఐదు వరకు కోల్ బెల్టు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని 5 నుండి 10 వరకు జిఎం పిఓ కార్యాలయం ముందు ధర్నాలు జరపాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ బ్రాంచి కంటి సమావేశంలో %ఖజ×% ఇల్లందు ఏరియా కార్యదర్శి పల్లెల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి వేముల గురునాథం, బ్రాంచి అధ్యక్ష కార్యదర్శి కే వెంకట భాయ్, కొత్తపల్లి రఘు, రాష్ట్ర నాయకులు మూడు సంజీవ్ బ్రాంచి కమిటీ నాయకులు ధనాలశామంత్, రామకృష్ణ బాలు, ఉపేందర్ రమేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యాదవ బంధుమిత్రుల. వన సమారాధన కార్యక్రమంను జయప్రదం చేయండి

**అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్**



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 23:** ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ కురుమ బంధుమిత్రుల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన యాదవ సభ్యుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ మనసు మారధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమదిగా భావించి విజయవంతం చేయాలని, ప్రకృతిని ఆస్వాదించడమే ప్రధాన ఉద్దేశంగా అన్ని కులాల భోజనాల కార్యక్రమం కార్తీక మాసంలో జరుగుతుందని, పురాణాల ప్రకారం అనాదిగా శ్రీకృష్ణుని ఆదేశానుసారం యాదవులు మొట్టమొదట వనభోజన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దానిలో భాగంగా ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈనెల 24న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం వర్గాలు, పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు. , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ,అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్,గొర్ల యశ్వంత్ యాదవ్, కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ కురుమ మరియు యాదవ సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు జిల్లాలోని యాదవ కులానికి కురుమ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు డాక్టర్లు న్యాయవాదులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జున యాదవ్, చింతల వెంకయ్య యాదవ్, అరిపిన్ని అశోక్ యాదవ్, అర్వలాల కృష్ణ, కేత బోయిన రాంబాబు అర్వసత్యం, అల్లిక బక్కయ్య, అరవ బాబు అరవ గంగయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా రివార్డ్స్ అందుకున్న

# మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు

**- అత్యధిక కన్విక్షన్ రేట్ గా మన మహబూబాబాద్ జిల్లా**

**తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డ్స్ అందుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య**

**- గంజాయి కేసులో 11 కన్విక్షన్స్, 39 మందికి జైలుశిక్ష**



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 23 :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన రివార్డ్ మేళాలో రాష్ట్రావ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లా కు వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమీదుగా మహబూబాబాద్ జిల్లాపోలీస్ అధికారులు రివార్డ్స్ అందుకొన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అన్నారు. ఒక కేసులో దొషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో,దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుందన్నారు. గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, మరిపెడ ఎస్ఐ సతీష్, బయ్యారం ఎస్ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా రివార్డ్స్ అందుకున్నారు.

## మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ గెలుపు సంబురాల్లో చిట్యాల బీజేపీ



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమి ఘన విజయం సాధించింది దీంతో, శనివారం సాయంత్రం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాన సంచాలు కాల్చి సంబ రాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, దీంతో మహారాష్ట్ర ప్రజలు బిజెపి కూటమికి పట్టం కట్టారని ఆయన అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానం గెలిపొందే దిశగా పని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ మైదం శ్రీకాంత్ వల్లాల ప్రవీణ్ రాయిని శ్రీనివాస్, మణికుమార్ ,సాద సదానందం, చింతల రాజేందర్, పిట్టల నాగరాజు, ఓదెల శ్రీహరి, మార్త అశోక్ అనుప మహేష్ కేంసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### గౌడ కార్తీక మాస వన భోజనాలకు

## మంత్రి పొన్నంకు ఆహ్వానం

**- ఆహ్వాన పత్రికను అందిస్తున్న గోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్**



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 23:** గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ నేతృత్వంలో ఖిలా వరంగల్ మధ్య కోటలో గల చిల్డ్రన్ పార్క్ లో ఆదివారం నిర్వహించే గౌడ కార్తిక మాస వనభోజనాలకు రావాల్సి ఒదిగా బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హైద్రాబాదులోని మంత్రి స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఆహ్వాన పత్రికను అందించిన వారిలో గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ తో పాటు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మండ వెంకన్న గౌడ్, గోపా నాయకులు హరీష్ గౌడ్, మణికంఠ గౌడ్,రమేష్ గౌడ్ తదితరులున్నారు.

### వెంటనే స్పందించి ఎండోమెంట్ సెక్రటరీకి

## ఆదేశాలు ఇచ్చిన రాష్ట్రపతి ముర్ము



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 23** విశ్వహిందూ మహాసంగా ఆధ్వర్యంలో హిందూ సంస్కృతిని మరియు గుడులను కాపాడుతున్న తెలంగాణ రాష్ట్ర శివభక్తుల గిరిజన పూజారులకు దీప దూప నైవేద్య పథకం కింద నెలసరి పదివేల రూపాయలు వేతనాన్ని అందించాలని తెలంగాణ ఎండోమెంట్ శాఖకు, జాతీయ ఎస్టీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్కు లేక రాయడం జరిగిందని, కాని ఆ శాఖల అధికారులు స్పందించడం లేదని విశ్వహిందూ మహాసంగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు ఓ ప్రకటనలో తెలియజేశారు..అయితే భరత రాష్ట్రపతి ముర్ముకు రెండవ ప్రయత్నం గా లెటర్ పెట్టాము అని సమేలు అన్నారు. వెంటనే స్పందించిన రాష్ట్ర పతి ఎండోమెంట్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారని సామేలు అన్నారు. ఈ విషయంలో సహకరించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, భారతీయ సర్వ సమాజ్, మహాసంగ్ జాతీయ అధ్యక్షులు, మరియు మాజీ భారత ప్రభుత్వ సలహాదారు మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ శ్రీరామ్ కుమార్ వాలియా, విశ్వహిందూ మహాసంగ్ జాతీయ కోఆర్డినేటర్ మహంతు ముకేశ్నాథ్, లక్ష్మీ ఠాగూర్ మహావీర్ కొరవి రమేష్ కేతన్ కు ప్రత్యేక ధన్యవాదాలు చేశారు.

# ఎన్కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల వివరాలు విడుదల




**తొలి సమయం, చర్ల, నవంబర్ 23**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో శుక్రవారం జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన నక్సల్స్ అందరినీ గుర్తించే ప్రక్రియ పూర్తయింది. ఈ ఎన్కౌంటర్లో దక్షిణ బస్తర్ డివిజన్ మిలిటరీ ఇన్చార్జ్ మడకం మాసాతో సహా 02 డివిసిఎం 03 ఎసిఎం, 04 పిఎల్జిఎ క్యాడర్లతో సహా మొత్తం 10 మంది నక్సల్స్ మరణించారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో మొట్టమొదటిసారిగా, ఒక సంవత్సరంలో 200 మందికి పైగా మావోయిస్టులు మరణించారు .ఘటన స్థలంనుంచి

ఇన్సాస్, ఏకే-47, ఎస్ఎల్ఆర్, 9ఎంఎం పిస్టల్ సహా మొత్తం 11 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్కౌంటర్లో మరణించిన నక్సలైట్లకు 40 లక్షల రూపాయల రివార్డును ప్రకటించారు. సుక్మా జిల్లాలోని థానా భేజీ ప్రాంతం పరిధిలోని కొంటా, కిస్తారం ఏరియా కమిటీకి చెందిన నక్సల్స్ ఉన్నట్లు సమాచారం అందడంతో డీఆర్జీ సుక్మా, బస్తర్ ఫైటర్స్ సుక్మా, సీఆర్పీఎఫ్ 50వ, 219వ బెటాలియన్లు కలిసి కోరజ్గూడ, దంతేష్పురం, నాగరం, భండార్ పదర్ గ్రామాలలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలకు బయలుదేరాయి.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కిరణ్ చవాన్ మాట్లాడుతూ, ఆపరేషన్ సమయంలో, శుక్రవారం ఉదయం 09:00 గంటలకు దంతేష్పురం-భండార్ పాదర్-కోరాజగూడ మధ్య మున్నుర్కొండ కొండ వద్ద పోలీసు పార్టీ, మావోవాదుల మధ్య ఎన్కౌంటర్ జరిగిందని తెలిపారు. ఎన్కౌంటర్ తరువాత, 1 నాగ్ ఎకె-47,01 నాగ్ ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్, 1 నాగ్ ఎస్ఎల్ఆర్ రైఫిల్, 1 నాగ్ 9 ఎంఎం పిస్టల్, 1 నాగ్ సింగిల్ షాట్ రైఫిల్, 6 నాగ్ మజెల్ లోడింగ్ రైఫిల్ మరియు పెద్ద మొత్తంలో ఇతర నక్సల్ వస్తువులతో పాటు 3 మహిళలతో సహా మొత్తం 10 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

ఎన్కౌంటర్లో మరణించిన నక్సల్స్ అందరినీ గుర్తించే ప్రక్రియ పూర్తయిందని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందరరాజ్ పి తెలిపారు. ఈ ఎన్కౌంటర్లో సౌత్ బస్తర్ డివిజన్ మిలిటరీ ఇన్చార్జ్ డివిసిఎం మాసా, సౌత్ బస్తర్ డివిజన్ స్మాల్ యాక్షన్ టీమ్ కమాండర్ లఖ్మా మడ్వి, కొంటా ఎల్ఓఎస్ కమాండర్ రితికాతో సహా మొత్తం 02 డివిసిఎం 03 ఎసిఎం 04 పిఎల్జిఎ కేడర్లు మరణించారు. మడకం (దుధి) మాసా ఉమర్ నివాసి భండార్ పాదర్ పోలీస్ స్టేషన్ భేజి జిల్లా సుక్మా, దక్షిణ బస్తర్ డివిజన్ ఏం ఐ ం ఇన్ఛార్జ్ ప్లాటూన్ నెం. 04, 08 ఇన్ఛార్జ్ (డివిసిఎం) రివార్డ్ ఎనిమిది లక్షలు. లఖ్మా మార్వి పామేద్ జిల్లా బీజాపూర్లోని జిలోడగడ్డ పోలీస్ స్టేషన్ నివాసి, డివిజన్ స్మాల్ యాక్షన్ టీమ్ కమాండర్ (డివిసిఎం) ఎనిమిది లక్షలు. కరాటం కోసా రెగ్గట్ట పోలీస్ స్టేషన్ భేజి జిల్లా సుక్మా నివాసి, ప్లాటూన్ కమాండర్ నం. 08 పీపీసీఎం (ఏసీఎం) అవార్డు ఐదు లక్షలు.

దుర్రో కోసి అలియాస్ రితికా పిత రుషా ఆర్/ ఆఫ్ పాలమడుగు థానా పోలంపల్లి జిల్లా సుక్మా, కొంటా ఎల్ఓఎస్ కమాండర్ (ఎసిఎం) రివార్డ్ ఐదు లక్షలు.

దంతేష్పురం పోలీస్ స్టేషన్ భేజి జిల్లా సుక్మా నివాసి ముచాకి దేవా, ఏరియా మిలిటియా కమాండ్ చీఫ్ (ఎసిఎం) ఐదు లక్షలు. దుధి హంగి పతి దుధి మాసా భెజి జిల్లా సుక్మా భండార్ పాదర్ పోలీస్ స్టేషన్ నివాసి, ప్లాటూన్ నెం. 04 సభ్యులకు 02 లక్షల రివార్డ్. దంతేష్పురం పోలీస్ స్టేషన్ భేజీ జిల్లా సుక్మా ప్లాటూన్ నెం. 04 పార్టీ సభ్యునికి 2 లక్షల రివార్డు. గంగ్రాజ్పార్ పోలీస్ స్టేషన్ కొంటా జిల్లా సుక్మా ప్లాటూన్ నెం. 04 పార్టీ సభ్యుల అవార్డు రెండు లక్షలు. పామేద్ జిల్లా బీజాపూర్లోని జిలోగ్గడ్డా పోలీస్ స్టేషన్ నివాసి కవాసి కేస. ప్లాటూన్ నెం. 04 పార్టీ సభ్యుడు (దుధి మాస గార్డ్) రెండు లక్షలు. కుంజమ్ వామ నివాసి చింతగుఫా సైనిక బృందాన్ని కమాండర్ పోలీస్ స్టేషన్కు పంపాడు. 01 లక్షలు చెల్లించింది.

డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ కమలోచన్ కశ్యప్ మాట్లాడుతూ, శుక్రవారం న భండార్ పాదర్లో జరిగిన ఎన్కౌంటర్లో, పీ ఎల్ జి ఏ ప్లాటూన్ నెం. భద్రతా దళం ప్రణాళికాబద్ధంగా






చేపట్టిన ఆపరేషన్ కారణంగా 04కి చాలా బలమైన దెబ్బ తగిలింది అన్నారు . ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, బస్తర్ రేంజ్, శ్రీ సుందరరాజ్ పి. మాట్లాడుతూ, 2024 సంవత్సరంలో, డిఆర్జి/ఎస్టిఎఫ్/బిఎఫ్/కోబ్రా/సిఆర్పిఎఫ్/బిఎస్ఎఫ్/ఐటిబిపి/సిఎఎఫ్ మరియు అన్ని ఇతర భద్రతా దళాలు ఉత్తమ సమన్వయం మరియు వ్యూహం కింద బస్తర్ డివిజన్ కింద భద్రతా దళం నిర్వహించిన నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల ఫలితంగా 04 డికెఎస్జెడ్సి, 13 డివిసిఎం, 39 ఎసిఎమ్లతో సహా మొత్తం 207 మృతదేహాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిషేధిత అక్రమ సిపిఐ మావోవాద సంస్థపై సమర్థవంతమైన చర్య తీసుకోవడానికి స్థానిక జిల్లా పోలీసు దళం, డిఆర్జి మరియు కేంద్ర పారామిలిటరీ దళాల మెరుగైన సమన్వయం మరియు వ్యూహం ఫలితంగా, 2024 లో బస్తర్ డివిజన్ కింద జరుగుతున్న నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల సమయంలో మొత్తం 207 మంది నక్సల్స్ మృతదేహాలు, 787 మంది నక్సల్స్ అరెస్టు చేయబడ్డారు, 789 మంది నక్సల్స్ లొంగిపోయారు మరియు 262 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. దేశ నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ చరిత్రలో మొట్టమొదటిసారిగా, 01 సంవత్సరాల ఆపరేషన్ కింద ఒక రాష్ట్రంలో 200 మందికి పైగా మావోవాదుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బస్తర్ రేంజ్ నివేదించింది.

# పంటకు ప్రభుత్వం గిట్టుబాటుధర ప్రకటించాలి

**తొలి సమయం, చర్ల, నవంబర్ 23**

చర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో శనివారం సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం మరో జిల్లా నాయకురాలు కల్పన లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు చేయాలని రైతుల ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో వేగవంతం చేయాలని వారు అన్నారు. వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని వారు కోరారు. తేమ పేరుతో పంట ధరలు తగ్గించరాదని అకాల వర్షాలకు తడిసిన పత్తి వరి మిర్చి మొక్కజొన్నలు ప్రభుత్వం ఎంఎస్పి ధరలకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా తార్పాలెన్ లను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని చేయాలని రైతు భరోసా ఖరీఫ్ రబీ కలిపి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో వెయ్యాలని దొడ్డు సన్న ధాన్యాలతో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని




పసుపు, మిర్చి, చెరుకుకు, ఎంఎస్పీ ధరలు ప్రకటించాలని అన్నారు. 58 సంవత్సరాలు నిండిన రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు బీమా పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలని ధరణి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేని ఎడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమస్యలన్నీటి పరిష్కారం కై రైతు సంగం ఆధ్వర్యంలో మండలాల్లో, డివిజన్లో, జిల్లా కేంద్రాలలో, కార్యక్రమాలు కొనసాగడం జరుగుతుందని వారు తెలిపారు. అందులో భాగంగానే అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం చర్ల మండల నాయకులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని శనివారం చర్ల స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సిమిడి సుజాత, సాయన్న, చుక్కన్నా, మండల నాయకులు పూజారి సామ్రాజ్యం, మెహముద, నరసింహ, చెన్నం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పి పార్టీలోకి కొండా చరణ్

## భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామకం

**తొలి సమయం, చర్ల, నవంబర్ 23**

నవంబర్ 22 శుక్రవారం నాడు భద్రాచలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఇన్స్టిట్యూట్ లో జరిగిన బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ సమక్షంలో పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు కొండా చరణ్ ని భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించడం జరిగింది ఈ ఎన్నికను ఉద్దేశించి కొండా చరణ్ మాట్లాడుతూ




అణగారిన వర్గాలైన బహుజనులకు రాజ్యాధికారం కావాలని కృషి చేస్తున్న బీఎస్పీ పార్టీలో చేరడం నా బాధ్యతగా భావిస్తున్నాను అని పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని మహనీయుల బాటలో నీలి జెండా నీడలో ఎటువంటి తడబాటు లేకుండా బెహన్ జీ మాయావతి గారి నాయకత్వంలో బహుజన సిద్ధాంతాన్ని నా శక్తి మేరకు ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. సమాజంలో నెలకొన్న అసమాన తలను తొలగించడం అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ ఆర్థిక సామాజిక పరంగా సమానత్వాన్ని కల్పించడం కేవలం ఒక్క బీఎస్పీ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు .రాజ్యాధికారం సాధించినప్పుడే అణగారిన వర్గాల బ్రతుకుల్లో మార్పు వస్తుందని అన్నారు అణగారిన వర్గాలకు అధికారం అందకుండా రానివ్వకుండా కుట్రలు జరుగుతున్నాయని ఈ కుట్రని సమర్థవంతంగా బహుజన సమాజం ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు రాజ్యాధికార సాధన కోసం బహుజనులు ఐక్యం కావాలసిన అవసరం ఉందని అన్నారు బీఎస్పీ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికారం కోసం జరుగుతున్న ఉద్యమానికి ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు విద్యార్థి యువత సహకరించలని భాగస్వామ్యుల అవ్వాలి పిలుపునిచ్చారు నన్ను నమ్మి భద్రాచలం పార్టీ నియోజకవర్గం భాద్యతలు అప్పగించిన బీఎస్పీ పార్టీ జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కై అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి తోడ్పడుతా అని అన్నారు

# 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డిది మిడిల్ క్లాస్ మెంటాలిటీ**

**టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు**

**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్23:**

ఇండియాలోని 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు కురిపించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో బండ్ల మాట్లాడుతూ ఆయనది ఈరోజుకు కూడా మిడిల్ క్లాస్ మెంటాలిటీ అని చెప్పారు. ముఖ్యమంత్రిని అనే అహంభావం అస్సలు లేదని అన్నారు. ఇదివరకు ఉన్న సీఎంను కలవాలంటే ఎంత కష్టం ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. పదేళ్లపాటూ మంత్రులనే కలవలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉన్న బ్యూటీ వాళ్ల కుటుంబమే అని కొనియాడారు. ఎవరని అయినా రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుని పేరు పెట్టి పిలుస్తారని చెప్పారు. ఇదిలా ఉంటే బండ్ల గణేష్ నిర్మాతగా, నటుడుగా ఎంతో పేరు సంపాదించుకున్నారు. మొదట కమిడియన్ గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఆ తరవాత నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. తీన్ మార్ సినిమాకు నిర్మాతగా చేయగా ఆ సినిమా నష్టాలను తెచ్చిపెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా పవన్ కల్యాణ్ తో గబ్బర్ సింగ్ సినిమాను నిర్మించారు. ఈ సినిమాతోనే బండ్లకు నిర్మాతగా గుర్తింపు వచ్చింది. ఆ తరవాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినప్పటికీ సినిమాలను నిర్మిస్తున్నారు. కేవలం సినిమాతే కాకుండా బండ్ల రాజకీయాల్లోకి సైతం ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నుండి ఆయన ఎమ్మెల్యే టికెట్ కూడా ఆశించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ టికెట్ దక్కకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఇక గతంలో చాలా సార్లు తనకు రేవంత్ రెడ్డి అంటే అభిమానం అని చెప్పగా మరోసారి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించారు.

# అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు**

**నలుగురు మృతి, 8 మందికి గాయాలు**

**అనంతపురం,నవంబర్23:** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసిపల్లె గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదస్థలిలోనే ఇద్దరు మృతి చెందగా, మార్గమధ్యలో మరో ఇద్దరు మృతి చెందారు. కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వెళ్లారు. పని ముగించుకుని తిరిగి వారి స్వగ్రామానికి ఆటోలో వెళు ్తండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాంజమనమ్మ, బాల గద్దయ్య, డి.నాగమ్మ, నాగమ్మ ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన కూలీలను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిని ఎస్పీ, డీఎస్పీ పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు...ఈ ప్రమాదంపై కేసు నమోదు చేశారు. కాగా అనంతపురం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఐదు నెలల చిన్నారితో సహా తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్నారు. అప్పుల భారమే ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైందని భావిస్తున్నారు. దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించారు. ఈ విషాద ఘటన అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలోని పాత పోలీసు స్టేషన్ మెయిన్ సంత బజార్ వద్ద ఉన్న పెద్దమ్మ స్వామి గుడి వద్ద గురువారం వెలుగు చూసింది. అక్కడ కృష్ణకిషోర్ (45), శిరీష (35) నివాసిస్తున్నారు. వీరికి ఐదు నెలల కుమార్తె ఉన్నారు. నార్పల గూగూడు రోడ్డులో కృష్ణ కిశోర్ మెడికల్ స్టోర్‌ను నిర్వహిస్తున్నారు. షాప్ నిర్వహణ కోసం అప్పులు చేసినట్లు తెలిసింది. షాపు నుంచి వచ్చే ఆదాయం అంతంతమాత్రమే. దీంతో ఆదాయం లేకపోవడంతో అప్పులు తీరే దారి లేకపోయింది. దీంతో భార్యాభర్తలు మదనపడుతూ ఉన్నారు. ఆత్మహత్య శరణ్యమని భావించి నాలుగు రోజుల క్రితం భార్యాభర్తలిద్దరూ తమ ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గత నాలుగు రోజుల నుంచి కృష్ణ కిశోర్ ఇంటి తలుపులు మూసి ఉండడం, మృతదేహాల కుళ్లిపోయి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూస్తే భార్యాభర్తలిద్దరూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించారు. ఐదు నెలల కుమార్తె ఊయ్యాలలో విగత జీవిగా పడి ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే వీరు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. వేలాడుతున్న మృతదేహాలను పోలీసులు దింపారు. పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్ తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం..

**పవన్ కళ్యాణ్ అడుగుపెట్టిన ప్రతీ చోట విజయమే**

**అమరావతి,నవంబర్23:** మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయంతో కూటమి పార్టీ నేతలు సంతోషంలో మునిగిపోయారు. ఇప్పటికే వెలువడిన ఫలితాల్లో అద్భుత ఫలితాలతో అధికార పీఠాన్ని అందుకోవడం ఖరారైంది. ఈ తరుణంలోనే జనసైనికులు సైతం పండుగ చేసుకుంటున్నారు. ఎందుకంటే.. మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో.. పవన్ ఎంటర్ అయితే.. విన్నింగ్ మారిపోతుంది అంటూ పంచ్ డైలాగులు పేర్చుతూ.. సంబరపడిపోతున్నారు. తెలంగాణాతో సుదీర్ఘ సరిహద్దు పంచుకునే మహారాష్ట్రలో తెలుగు వారి ప్రభావం ఎక్కువగానే ఉంటాయి. బోర్డర్ నియోజకవర్గాల్లో తెలుగు ప్రజలు.. అక్కడి విజయాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఈ కారణంగానే.. పవన్ సాయాన్ని కోరారు.. కూటమి పార్టీలు. దాంతో.. రంగంలోకి దిగిన పవన్.. మహారాష్ట్రలో విస్తృతంగా ప్రచారం చేశారు. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించి.. ఓట్లు అభ్యర్థించారు. అక్కడ పవన్ ప్రసంగాలకు సైతం మంచి స్పందన వచ్చింది. అప్పటి ఎఫెక్ట్.. ఇప్పటి ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్నిచోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో.. అంతా పవన్ మ్యానియా అంటూ సంబరపడిపో తున్నారు.. డిప్యూటి సీఎం అభిమానులు. కూటమి తరపున పుణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్‌లలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ స్థానాల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులైన.. కాంబ్లె సునీల్ ధ్యాన్ దేవ్(పుణే), ముంగంటివార్ సుధీర్ సచ్చిదానంద్ (బల్లార్ పూర్), దేశ్‌ముఖ్ సుభాష్ సురేశ్‌చంద్ర (షోలాపూర్), అంతపుర్కర్ జితేష్ రాయ్ సాహెబ్(డెత్లూర్), రమేష్ కాశీరామ్ కరద్ (లాతూర్) లు విజయం సాధించారు. దీంతో పవన్ కళ్యాణ్ ప్రచారం వల్ల మేలు జరిగిందని బీజేపీ కూటమి అభ్యర్థులు మాట్లాడుకుంటున్నారు. రాజకీయాలు అందరూ చేస్తారు.. కానీ సరైన వ్యూహాలు కొందరే అనుసరిస్తారు. అలాంటి వ్యూహాన్నే తన వెంట తీసుకెళ్లిన పవన్ కళ్యాణ్.. మహారాష్ట్రలో ఆకట్టుకునే ప్రసంగాలు చేశారు. మహారాష్ట్ర ఆరాధ్య దైవమైన శివాజీ మహారాజ్ ను గుర్తు చేస్తూ.. ఆయన చేసిన ప్రసంగాలు అక్కడి ప్రజల్ని ఆకట్టుకున్నాయి. సందర్భాన్ని బట్టి మరాఠాలోనూ ప్రసంగించిన పవన్.. తన అభిమానుల్ని కూటమి పార్టీ అభ్యర్థుల వైపు మళ్లించడంలో సక్సెస్ సాధించారు. మహారాష్ట్ర నేల మీద నుంచి హిందూ ధర్మ రక్షణ గురించి మాట్లాడిన పవన్ కళ్యాణ్.. అక్కడి యువతలో ఆలోచనను రేకెత్తించారు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టేందుకు వచ్చిన అసదుద్దీన్ ఓవైసీ వంటి వాళ్లకు వార్నింగ్ ఇచ్చి. తనదైన శైలి రాజకీయాలు చేశారు. తన బహిరంగ సభలు, సమావేశాల్లో ఎక్కువగా హిందుత్వ పరిరక్షణ గురించి మాట్లాడిన పవన్ కళ్యాణ్.. ఓట్లను ఆకర్షించడంలోనూ ముందువరుసలో నిలుచున్నారు. బాలా సాహెబ్ ఠాక్రే ప్రసంగాలను, ఆయన ఆలోచనలను ప్రస్తావిస్తూ మాట్లాడిన పవన్ కళ్యాణ్.. ప్రత్యర్థి ఉద్దవ్ ఠాక్రే వర్గం అభ్యర్థుల ఓట్లు చీల్చడంలో మంచి వ్యూహాన్ని అనుసరించారు. ఇలాఅనేక రకాలుగా మహారాష్ట్ర ఎన్నికల్లో మహా యుతి కూటమి విజయానికి జనసేనానిపవన్‌కళ్యాణ్‌మంచితోడ్పాటు అందించారు.

# పెన్షన్ దారుడు మరణిస్తే భార్యకు నెల రోజుల్లోనే పెన్షన్

**పింఛన్ దారులకు తీపికబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం**

**అమరావతి,నవంబర్23:** పెన్షన్‌దారుడు మరణిస్తే భార్యకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెన్షన్‌దారుడు నవంబర్ 1 తరువాత మరణిస్తే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పింఛనుదారుడి భార్య నవంబర్ 15 లోపు గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు అందచేస్తే, ఆమోదం పొందిన తరువాత డిసెంబర్ 1 నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఒకవేళ నవంబర్ 15 తరువాత అందజేస్తే, 2025 జనవరి 1న నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జి. వీరపాండియన్ ఉత్తర్వులు విడుదల చేశారు. జీవిత భాగస్వామి పెన్షన్ మంజూరు కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్‌వోపీ) ఇచ్చారు. కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటికే ఉన్న పెన్షనర్ మరణిస్తే, జీవిత భాగస్వామి పెన్షన్ (వితంతువు) మంజూరు చేస్తారు.

1. పెన్షనర్ మరణం నవంబర్ 1, లేదా తరువాత సంభవించింది, జీవిత భాగస్వామి పెన్షన్ డిసెంబర్ 1 నుండి ప్రాసెస్ చేయబడుతుంది.
2. ప్రతి నెలా పెన్షన్‌ల పంపిణీ పూర్తయిన తర్వాత, చెల్లించని పెన్షనర్‌ల రిమార్క్స్ క్యాప్చర్ ప్రొవిజన్ మొబైల్ యాప్‌లో డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ ద్వారా క్యాప్చర్ చేయడానికి ప్రారంభించబడుతుంది.
3. పెన్షనర్ కోసం డెత్ రిమార్క్ క్యాప్చర్ చేసేటప్పుడు, జీవిత భాగస్వామి వివరాలు, జీవిత భాగస్వామి ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వంటివి తీసుకుంటారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101